Reg. No. M. 3152.

# జమీన్ రైతు

"ZAMIN RYOT"

A Telugu Weekly Voice of Ryots & Zamin Ryots

ప్రతి శుక్రవారము ప్రకటింపబడును.

సంపుటం 5 నంచిక 32 | నెల్లూరు 16-10-36 శుక్రవారము. | సం॥ చందా 3-0-0 విడిప్రతిక ఒక అణా

# పౌరసత్వముల నెవరు నిరోధింపకూడదు

భారతదేశమున ప్రజాసత్వము లతిదారుణముగ హరింపబడుచున్నను, ప్రజలందు విద్యాధికు లందరి యందును ఆచర్యలు తగినంత కోపమును గల్గించు చున్నట్లు గన్పింపదు. పౌరసత్వములు అణచివేయబడుచున్న విషయమును అంతగను గుర్తించుచుండిరి. దానివలన దేశాభివృద్ధికి గలుగు నష్టమునుగూడ చాలమంది శాంతముగనూహించు కొనగలిగిరే యుందురు. కాని తమ సత్వము లిటుల తొలగింపబడు చున్నందులకు కోపము గాని, భావోద్రేకముగాని గల్గుచున్నటుల గన్పింపదు. నిర్బంధ చర్యలవలన ఎక్కువగ బాధలు పడినది కాంగ్రెసు వాదులగుటచే వారట్టి సంఘములను స్థాపించుచున్నారని కొందరు భావించు చున్నారని కొందరు భావించుచున్నారు. యిది వరకే కొందరట్టి ఆరోపణలను గావించిరి. కాంగ్రెసువారికి సంఘమును స్థాపింపగోరుట, నిర్బంధముల దప్పించుకొనుటకుగాదు. అధికారమున నున్నను, పౌరసత్వముల నెవరునుగూడ నిరోధింప కుండుటకుగా నీ సంఘమేర్పడును. మీయొక్క గాని మిత్రుల యొక్కగాని స్వాతంత్రమును భంగపరుపబడినపుడు నిరసించుట గొప్పగాదు. పౌరసత్వరక్షణ సంఘమున్నను శత్రువులనుగూడ మనమట్టి చర్యల నిరసింతుము. కాని మీకు విరోధులుగానివాని వాక్కులు నిరోధింపబడినపుడు గూడ ఆచర్యల నిరసించుటయే నిజమగు పౌరసత్వరక్షణము. అదియే మన సదుద్దేశములు, నిజమగు పరీక్ష.

బెంగాలునందు ఎట్టి కఠిన నిర్బంధ శాసనము లున్నను, శాంతియుతులగు వ్యక్తులు సురక్షితముగ నేర్పాటు వారికేమైన నష్టము గలుగుచున్నదా యని కొందరు ప్రశ్నింపవచ్చును. ప్రభుత్వచర్యల నెవ్వరును ఆక్షేపింపని వారెల్లపుడును క్షేమమే. అసలు ప్రభుత్వ నిరంకుశ చర్యలకు కారణము బలము అట్టివారు. ఎల్లపుడు క్షేమముగనే యుందురు. ఎందుకుండరు? ఏ ప్రభుత్వమునందు గాని పౌరసత్వము లెంతవరకు కాపాడబడు చుండెనను విషయమును ఆ ప్రభుత్వమునకు శాంతియుతముగ ప్రతిఘటించుటకు సాహసించి అనుభవించు స్వాతంత్రమునుబట్టి నిర్ణయింపవలెను.

పౌరస్వాతంత్ర్యరక్షణ సమస్య, రెండు సంవత్సరములుగా నీదేశమున చర్చింపబడుచున్నది. ఈ

జాలరు. వ్యక్తులను అభివృద్ధి పొందజాలరు. ప్రభుత్వమువారవలంబించు నిర్బంధ చర్యలకంటెను గూడ నట్టి చర్యలవలన నీ ప్రజలలో వ్యాపించు భయము, దేశాభివృద్ధికి విఘాతుల్యమైనది. భారతదేశమందు, అందు ముఖ్యముగ బెంగాలు నందు వార్తాపత్రికలయొక్కయు పత్రికా సంపాదకుల యొక్కయు స్థితి చూడుడు. ముద్రణ శాసనమువలనను, క్రిమినలు లా చట్టమువలనను, అధికారుల బెదరింపు వలనను, భరాతలుల వలనను వారనుభవించుచున్న కష్టములు ఇంతింతని చెప్ప నిలవేదు. అట్టి కష్టములతో గూడ తమ బాధ్యతలను నిర్వహించుచున్న భారత వార్తాపత్రికా నిర్వాహకుల ధైర్యసాహసము లెంతయు ప్రశంసనీయములు.

ఈ దేశమున, పౌరస్వాతంత్ర్య రక్షణసంఘము యొక్క అవసరమును గూర్చి నిరూపింపవలసిన అవసరములేదు. స్పష్టముగ గన్పించుచునే యున్నది. భారతదేశము పారతంత్ర్యమునం దున్నంత కాలము, ప్రభుత్వమునుండి ప్రాపసత్వములకై నిట్టి దండయాత్రలు సాగుచునే యుండును. ప్రజలు వానినెదుర్కొనక తప్పదు. కాని ఇపుడున్న స్వాతంత్ర్యము నైనను కాపాడుకొనుటకు ప్రజలు ప్రయత్నింపని యెడల, ఇంతవరకున్న స్వల్పస్వాతంత్ర్యములుగూడ నిర్మూలింపబడును. 20 సంవత్సరములనాడే దేశమునగల ప్రాపస్వాతంత్ర్యముగూడ యిపుడులేదు. ఇన్ని ప్రజాసత్వములు తొలగింపబడు చున్నను, కాంగ్రెసేతరులు ఆగాగ్రసనము వహించి యూరకొనుచుండుట ఆశ్చర్యకరము. ఇంకను మరికొంత కాలమిటు లూరకున్న యెడల నీవాస్య జీవితమునకే అలవడిపోయి, స్వాతంత్ర్యము నే పూర్తిగ మరచిపోదుము.

పౌర స్వాతంత్ర్యరక్షణమున కేర్పడు సంఘము, ఏదో ఒక రాజకీయపక్షమువారి చేతులలో మాత్రమే యుండరాదు. పౌరసత్వముల విలువ నెరిగినవారందరు నందు చేరవలెను. పాశ్చాత్య దేశముల సంగతి చెప్పనవసరములేదు. ఇతర దేశములందలి సంఘములందు అన్ని పక్షములవారును, అన్ని వృత్తులవారును కలసి పనిచేయుచున్నారు. దురదృష్టవశమున కొందరు మితవాదులు తప్ప చాలామంది యితరులు, పౌరస్వాతంత్ర్య రక్షణ సంఘమునందు

(తరువాయి 12 వ పేజీ 2 వ కాలము చూడుము.)

## ఈ స్వాతంత్ర్యములేనిది ప్రజాప్రాతినిధ్య పరిపాలన సాగనేరదు.

### పండిత జవహారిలాలుగారి సందేశము.

[ఈనెల 8 తేదిన మదరాసునందేర్పడిన భారత పౌరస్వాతంత్ర్య రక్షణ సంఘశాఖకు ప్రారంభోత్సవ మొనర్చుచూ పండిత జవహారిలాలుగారు క్రింది ఉపన్యాసము గావించిరి.]

దేశమునందుగల న్యాయవాదులు, ఇతరవృత్తుల లోనివారు, ఇతరపక్షములవారును, కాంగ్రెసువారి శాసనోల్లంఘనమున చేరకపోయినను ప్రాథమిక పౌరసత్వముల కాపాడుటకై నిట్టిసంఘము నిదివరకే యేల స్థాపింపలేదను విషయము చాల ఆశ్చర్యముగ గన్పించును. పౌరసత్వములన్నియు అణగద్రొక్కబడిన పిమ్మట నీదేశమున నీ రాజకీయోద్యమము కలయొత్తగలదు. మనదేశమున విద్యావంతులలో నీ విషయమున గన్పడుచున్న ఈ నిర్లక్ష్యౌదాసీన్యముల గాంచినపుడు ఆశ్చర్యముగలుగును. ఇతర పాశ్చాత్య దేశములందటుల గాదు. ఎంతయో పోరాడి కష్టపడి ఆ పౌర స్వాతంత్ర్యముల సంపాదించుకొనిరి. అందుచేవానిని వారి ప్రాణపదముగ కాచుకొనుచుండుట యందాశ్చర్యములేదు. అందు చేతనే మన దేశమున సర్. పి. ఎస్. శివస్వామయ్యరు గారువంటి వారుకొందరు నేను పంపిన యాహ్వానములకు విపరీతములగు సమాధాన మొసగిరి. పౌర స్వాతంత్ర్యములనిన ఏమియు నెరుగని వారుతప్ప ఇతరులెవ్వరును అట్టిజవాబులీ నొసగియుండెడి వారుగారు. శివస్వామయ్యగారు మితవాద నాయకులలో ప్రముఖులైనను, వారివైఖరి నితంమితవాద ప్రముఖులెవ్వరుగాని ఆమోదించెదరని భావింపజాలము. అది ఏరాజ ప్రతినిధియో, గవర్నరో, గావింపవలసిన వాదము. వారైనను, ఇంత మెత్తకొని అట్టివాదధోరణి నవలంబింపజాలరు.

ప్రజాప్రాతినిధ్య పరిపాలనకు, పౌరస్వాతంత్ర్యములు పునాదివంటివి. ఆస్వాతంత్ర్యము లేనిది, ప్రజా ప్రాతినిధ్య పరిపాలనము సాగ

## ఎన్నికల నిధి

### జవహారిలాల్, పటేల్‌గార్ల విజ్ఞప్తి.

"1936 నవంబరు నెల మొదటి తేదీనుండి 15 తేదీవరకును దేశము నందంతటను కాంగ్రెసు ఎన్నికలనిధి పక్షమును జరిపి కాంగ్రెసు ఎన్నికల నిధికి ధనమును విస్తారముగా సమకూర్చవలెను. ఈ 15 రోజులలోను కాంగ్రెసు సందేశమును ప్రజల కందరికిని తెలియజేయవలెను. శాసన సభల ఎన్నికల నిమిత్తము ప్రచారము చేయుటకును, కాంగ్రెసు అభ్యర్థులలో హరిజనులు మున్నగు బీదవారికి ఎన్నికల ప్రచారము నిమిత్తము కావలసిన ధనము నిచ్చుటకును, యీ నిధిలోని ధనము వ్యయపరుపబడును. అభ్యర్థులలో ధనవంతులగువారు స్వయముగానే వ్యయములను భరించెదరు.

# కర్షకోద్యమం దేశమంతా ఆవరించుకొంది.

—(:)—

## ప్రతిరాష్ట్రంలో కర్షకులు తమబాధ నివారణో పాయముల వెదకుచున్నారు.

**బీరారు.**

బీరారు రాష్ట్రంలో వార్ధా జిల్లాలో ఖల్‌గాన్ యను వూరుదగ్గర 3000 మంది కర్షకులు స్త్రీలు, పసిపిల్లకాయలు ఆబాల గోపాలము మంత్రి పుంగవుని మోటారుకారును రోడ్డుపై చుట్టవేసుకొని, తమ ఆకలి మంటను మాన్పువరకును మోటారును కదలనీయమని చెప్పిరి. రాత్రి 9 గం॥ వరకు యిరువురికి వాద ప్రతివాదములు జరిగెను. మంత్రిగారు వీరి ఆకలిని తీర్చిన తరువాతను, రోడ్లపై పనిపాటలు కల్పించెదనని వాగ్దానము చేసినమీదటను మోటారుకారు కదలిపోనివ్వబడెను.

**ధోల్‌పూరు సంస్థానము.**

ఇటీవల వేలకొలది కర్షకులు ధోల్‌పూరు సంస్థానాధీశ్వరుని నగరు చుట్టవేసుకొని తమ కష్టములు నివారణకై యత్నించిరి. ఎన్ని విజ్ఞప్తులు, చేసుకొన్నను ఘోరమైన డ్యూటీలు, భూమి పన్ను తగ్గింపబడలేదని తెలిపిరి. కర్షకుల తరపున యిద్దరు సంస్థాధీశుని దర్శించి వారి కష్టములు నివేదించుటకు అంగీకరింపబడెను. ఈసంధి జరుగులోపుగ 24 గంటలకాలము కర్షకులు వానలో తప్పతడియుచుండిరి.

**పంజాబు.**

సంకానాసిల్ గురుద్వారా కమిటీ వారి భూములు సాగుచేయు కర్షకులు ఫలితములో శిస్తులుపోను మిగిలిన ధాన్యములో తమకు రావలసిన సగము మినహాయించుకొని మిగత సగమును కమిటీ వారికి చెల్లించుచుండిరి. ఈపద్ధతిని కమిటీ వారు మార్చి, పన్నుకుపోగా మిగిలిన ధాన్యమంతయు, కర్షకులు తమభాగము ను ముందుగనే మినహాయించుకొనక నే తీసుకరావలెనని ఒక కొత్త వుత్తర్వు గావించిరి. పాతపద్ధతియందలి మార్పు కర్షకులకు అంగీకృతముకాలేదు. అందుచే కమిటీవారి భూములను సాగుచేయుచుండిన 8000 మంది పైరుకోయుటకు నిరాకరించిరి. అమృతసరమునందున కేంద్ర గురుద్వార కమిటీవారివద్దకు యీకర్షకులు రాయబారము పోవుచున్నారు.

**లయల్‌పూరు కాన్ఫరెన్సు.**

సెప్టంబరు 26, 27 తేదులలో జరిగిన లయల్‌పూరు మహాసభను 15 వేలకు పైగా కర్షకులు అలంకరించిరి. ప్రస్తుత సాంఘిక కట్టుబాటుల పద్ధతులవలన నేటి కర్షకదుస్థితి తొలగజాలదని ముజఫర్ అహమ్మద్‌గారు తెల్పిరి. కార్మికుల సహకారముతో ఆర్థిక, రాజకీయ, నిర్మాణమునందు మార్పుగావించ ప్రయత్నించవలెనని యుద్బోధించిరి.

ఇన్‌కంటాక్సు విధించు పద్ధతి ప్రకారము భూమిపన్ను విధింపబడవలెననియు గ్రామము లందలియున్న ఋణములన్నియు మాఫీ చేయవలెననియు, తీర్మానములు గావింపబడెను.

**మేర్వారా కాన్ఫరెన్సు.**

మేర్వార కర్షకుల కాన్ఫరెన్సు బీవారునందు సెప్టంబరు 26 తేదీన జరిగెను. ప్రతి గ్రామమునుండి డెలిగేట్లు వచ్చిరి. ఈరాష్ట్రమును కాటకపీడితమైన రాష్ట్రముగ పరిగణించి కాటకపుపనులు ప్రారంభించవలెననియు, తక్కావి అప్పులుయివ్వవలెననియు, కర్షకుల కష్టనివారణకు [illegible] తదితర మార్గములు ప్రభుత్వము [illegible] అవలంబింప వలయుననియు, భూమిప[illegible] లో 100 కి 50 వంతులు తగ్గించ[illegible] ననియు, చుట్టుప్రక్కనున్న అడవులలోనుండి కట్టెలు, పశువుల మేతను వుచితముగ తెచ్చుకోనివ్వవలెననియు, పావుకార్ల బాధలనుండి సంరక్షించవలెననియు తీర్మానములుగావించబడెను. సభానంతరము గొప్పవుత్సవము గావించబడెను.

**ఒరిస్సా.**

గత మాసమున జరిగిన ఖుర్దుడివిజన్ కర్షకులు వచ్చి అపూర్వవుత్సాహమును గన్పరచి వర్షముకురియుచున్నను కదలకయుండిరి. లక్నో కిసన్ మహాసభ యందు గావించబడిన తీర్మానములను ఆమోదించిరి.

**ఝబువా సంస్థానం.**

సంస్థానప్రజల మహాసభ నాయకులు నిర్బంధింపబడుటయు, ఆహారనిరసనము చేయుటయు గొప్ప ఆందోళన కలిగించినది. మూడు మూలలనుండి గ్రామముల నుండి 300 మంది తమనాయకుల నిర్బంధముపట్ల నిరసనము తెల్పుటకు ఝబువా వెళ్ళిరి వర్తకులు హర్తాలుగావించిరి.

(ఆల్ ఇండియా కిసన్ బుల్లెటిన్ నుండి)

## వెంకటగిరి ఎస్టేటు నౌకర్ల వింతచర్యలు.

—

వెంకటగిరి సంస్థానంలోచేరిన పొదలకూరు తాలూకా పొదలకూరు ఫిర్కాకు చేరిన మనమాల గ్రామంలో సుమారు 8 తరములుగా బత్తినివారికి 1½ గుంట పెరట్లుకలదు. ఆ పెరట్లమట్టు చెట్లచేగను మధ్య గడ్డివామిచేతను ఆక్రమింపబడి యుండును. తోటు చెట్లు అంతయు వారలయొక్క హక్కు స్వాధీనములో వుండెను. బత్తిని రామయ్యకాలంలోకూడా అధికార్లు "ఆ భూమిని విడుదలచెయ్య"మని బెదరించగా నా స్వాధీనములో హక్కులోనుండు భూమి నేనువదలనని చెప్పచుండెడివాడు. కరణము లెక్కలలో కూడా రామాబత్తుని రామయ్య వామిపెరట్లు గ్రామనత్తం, శిస్తులేదు. అని వుండేది కాలచక్రం ఎప్పటికప్పుడు మారుచుండును. రామయ్యకొమారుడు చిన్నయ్య తన అనుభవములో వుండే చెట్లు కొన్ని అమ్ముకొనినాడు. అప్పుడు గ్రామ మునసబ్ గారు తన డ్యూటీ పరిహారముగా "చిన్నయ్య దొంగతనముగా గ్రామ అనాధీనంచెట్లు నరికినాడు" అని పొదలకూరుఫిర్కా రివిన్యూ ఇన్‌స్పెక్టరుగారికి రిపోర్టు తోకదానిని విన్నవించుకొనినాడు.

ఆ రిపోర్టుతోకూడా హాజరయ్యాడు రివిన్యూ ఇన్‌స్పెక్టరుగారు శకునిమామలాగు. మునసబ్ గారితోకలసి చదరంగపు పెత్తు లెత్తుటకు మాట్లాడుకొని పాచికలాడుటకై బయలుదేరారు మిగుల అట్టహాసముతో శకునిగారు. గ్రామస్తు లిదిచూచి ఏమిటో మునిగిందని కంగారైనారు. బత్తిని రామయ్య ఇ. టివారికు పోయి నిల్చినది ఇన్స్‌పెక్టరు రథం. వారు క్రిందదిగి చిన్నయ్యను రప్పించి "ఏమిటోయ్ యీఅన్యాయం గ్రామఅనాధీనం చెట్లు నీవెట్లు నరుకుతుంటావ్" అనికేకవేసెను. చిన్నయ్య అధూముఖ మౌతారలకాలం నుండి మూడుతరములుగా మాస్వాధీనంలో వుంటూ యున్నది అనాధీనం, కాదని తెల్పెను. అంతట గ్రామలెఖలు పరిశీలించుటకై గ్రామలెఖలు తేబడెను. ఇన్స్‌పెక్టరు పెట్టెలు తిరుగటంతోటే లెక్కలలో పెద్ద సంధికొలం జరిగింది. "రామాబత్తిని రామయ్య పెట్లు వామి గ్రామనత్తం శిస్తు లేదు." అనదానిని సవరించి అనగా దానిని కొట్టుకొట్టి "అనాధీనం వామిమిట్ట" అని యున్నది కేంద్రు తెరచుకొనుచున్న యీకాగరిక ప్రపంచంలోకూడా యీలా పీకన్ని దాగుడు మూతలాడ తలచినారో!

ఇక లెక్క తనికీఏమిటి? ఇట్లు గందరగోళము జేసి అనెట్లు గ్రామమునసబు వరంగా జొప్పించి తాను నాయుడుపేటకు రథంపోగించుకొని వెడలి పోయినాడు. చిన్నయ్య చెట్లమ్మిన పైకం 7-0-0 అన్నా ! వెంకటేశ్వరునుండుపు చెల్లించుకొని యుండిన యీకష్టము కల్గకుండునేమోగాని అరదిందుకు పాల్పడలేదు. యీగ్రుడ్డిరాజ్య ప్రభుత్వంలో ఇటువంటి ఆక్రమములెన్నో తెక్కకు మించుచున్నవి. "ఎద్దు ఈనిందన్న దొడ్లో కట్టేయ్ అన్నట్లు" అధికార్లు రాజులకు అర్జీపెట్టి దావాచేయమను మాటేగాని వారు విచారించి న్యాయాన్యాయము తెలుపుకోరు. ఇదియా ఓట్ల రామందాడి సమయము. ఈశాసనాలా! ఓట్లకై గ్రామముల వెంబడి పొర్లుడి ప్రజల ఓటుకై పాదములు పట్టుకోక. ఇంతవరకే వీరి పరిపాలనా చర్యలకు విసిగి వేసారి ప్రజల దాక్షిణ్యము పొందలేక మొన్న అసెంబ్లీ ఎన్నికలలో పైకము గడ్డెట్టుకొన్న సంగతి మీరు మరువరు గదా. ఈచర్యలవల్ల రేపు బోర్డులకైనను ఓట్లు సాధింపగల యూహయున్నదా అని నాసందేహము. ఇంతకు నావిన్నపమేమన పరిపాలకులగు రాజులు యిందలి న్యాయాన్యాయముల విచారించి, న్యాయమును పాలింతురుగాక యని కోరుచున్నాను.

— ఒక రైతు.


చిన్న బిడ్డలకు

లివరుకు

బాల యకృదరిలోహము.

చిన్నబిడ్డలకు ఆశీర్వాదములగల లివరు వచ్చును. ఆలస్యము చేసిన మహోపద్రవము.

పైమందు అద్భుతమైన గుణమిచ్చును వేనకువేలు బిడ్డలకు నెమ్మది చేసినాము. వివరములు మందుతో పంపెదము. ప్రకటనాడంబరాల జూచి మోసపోవద్దు.

బీదలకు ఉచితము

విశ్వనాధ వైద్యశాల,
ట్రంకు రోడ్డు,
నెల్లూరు.

జమీన్ రైతు
శుక్రవారము
16—10—36.

## అరెస్టు వారంట్ల గోల.

1908 సంవత్సరపు సివిల్ ప్రొసీజరు కోడ్డును సవరించుటకు ప్రభుత్వసభ్యుడు సర్ హెన్రీ క్రెయికుగా రొకబిల్లును భారత శాసనసభలో గత సంవత్సరం సెప్టెంబరు 13 తేదిన ప్రతిపాదించియుండిరి. ఈబిల్లు వుద్దేశ్యము డిక్రీ బాకీదార్లందరిని చెరసాలలనుండి తప్పించవలయుననియు, బుద్ధిపూర్వకముగా ఋణముల నెగగొట్టదలచినవారు మాత్రమే చెరసాలలోనుంచబడవలెననియునున్నది. ఈ బిల్లు సెలక్టు కమిటీవారికి పంపబడి స్వల్పమార్పులు గావింపబడెను. ఈ కమిటీవారి సవరణబిల్లు ఈ వారమున చర్చకువచ్చెను. కాంగ్రెసు సభ్యులు రంగా, గాడ్గిల్ గార్లు యీ బిల్లువలన ఋణస్థుల కొసగు రక్షణ చాలదని వాదించిరి.

1869 డక్కను వ్యవసాయ సహాయ చట్టము వ్యవసాయదారులగు ఋణస్థులకు ఒసగుచున్నట్టి రక్షణ దక్షణదేశమంతట నిజముగ ఋణము ఎగవేయవలెననివుద్దేశము కలదా లేదాయను విచక్షణలేక, ఆప్పుశిక్రీల అమలుకొరకు వ్యవసాయదారుడగు ఋణస్థుని యెట్టివానినిఅరెస్టుచేయక రక్షణమొసగవలెనని గాడ్గిలుగారు తెచ్చినసవరణ వీగిపోయెను. ఇది చాల ముఖ్యము. శిస్తుబాకీ డిక్రీలకు సైతము వెంకటగిరివారు మంచి వ్యవసాయ తరుణమున రైతులపై అరెస్టు వారంట్లుబెట్టి ఆఫసలీ వ్యవసాయమును నష్టపరచిన కేసు లెన్నియేని గలవు.

100-కి 99 కేసులలో ఆస్తినిబట్టి [illegible]ణము లివ్వబడుచున్నవేగాని [illegible]నుబట్టి ఋణ మివ్వబడుట లేదు. ఋణస్థుడగు వ్యాపారదారు తాముతలంచని వ్యాపారములో నష్టము వచ్చినపుడును, ఆర్థికమాంద్యము సంభవించి తమ ఆదాయములు అడుగంటినపుడును, తమయత్నములకు విపరీత పరిస్థితులు అడ్డు తగిలినపుడును- రైతులు కాల వైపరీత్యములచేత వ్యవసాయములో అనుకొనని నష్టములు తటస్థించినపుడును, దుర్భర మనోవేదన, కుటుంబపోషణ, పశుపోషణ చేసుకొనలేక విలపించు తరుణమున చరసాల ప్రవేశము:కూడ సంప్రాప్తమైన అతనిస్థితి యెట్టిదిగా నుండునో యోచింపవలెను. కోట్లకొలది ఋణస్థులుండునట్టి యీ దేశమందు అమానుష చెరసాలా ప్రవేశము దుర్భరవిషయము. విధిలేని విషయములలో ప్రయోగింపక ఋణదాతలు దీనిని నిరంతరము దుర్వినియోగము చేయుచున్నారు. అరెస్టు విధానమును పురస్కరించుకొని ఎందరో వ్యక్తులు ఇతర ద్వేషములతో ఋణస్థులను అనవసరముగ బాధపెట్టుట ప్రతిదినము మనము కండ్లార జూచుచునేయున్నాము. ఎన్నికల విషయమున ఎన్ని అరెస్టువారంట్లు ఈ కక్షతో అమలు జరుపబడుచున్నవో మనము వీక్షించుచునేయున్నాము. ఋణమును వసూలుచేసుకొను సదుద్దేశముతోగాక ఋణగ్రస్తులను అవమానపరచు దురుద్దేశముతో యీ వారంట్లు ప్రయోగింపబడుచున్నవి.

ఈసవరణ బిల్లువలన ఋణములెగగొట్టవలెనను ఉద్దేశములేనప్పుడుఅరెస్టుచేయకూడదనియున్నది. ఈరక్షణ ఎంతమాత్రమును చాలదు. న్యాయస్థానముల కవకాశమిచ్చిన ఎట్టి స్వల్పకారణములకు జైలుకు పంపుటకు సైతము తప్పు డఫిడివేట్లపై ఆధారపడవలసి వచ్చును. కావున యీ బిల్లు యెంతమాత్రము ఈ సమస్యకు పరిష్కరింపజాలదని మాఅభిప్రాయము. కాని కాంగ్రేసు పార్టీవారు లేకున్న యింతమాత్రపు సవరణ గూడ నెగ్గకుండెడిదేమో? మరొక మార్గమైనను మినహాయింపులు లేనివిధముగ సర్వత్రా అరెస్టు వారంట్లబాధ తొలగవలసియున్నది.

---

## జవహర్లాలు ఆంధ్రదేశ సంచారము.

అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడును, లోకోత్తరపురుషుడును, త్యాగశీలుడు నగు పండిత జవహరిలాలుగారు 18, 19, 20 తేదులలో నెల్లూరు, గుంటూరు, కృష్ణ జిల్లాలయందు పర్యటనము సల్పనున్నారు. ఆంధ్ర దేశమునకు ఇది యొక అమూల్యతరుణము. పండితుడు కర్షక పక్షపాతి, కార్మికులకు కల్పతరువు. గాంగ్రెసు అంతయు ప్రజా సామాన్య మాక్రమించుకొనవలెనని అభిలషించు మహోదారచరితుడు. స్వయముగ వివిధ రాష్ట్ర పరిస్థితులను తెలుసుకొనుటకు దేశమంతటను పర్యటనము సల్పుచున్నారు. వీరెచ్చటికి వెళ్లినను అపూర్వోత్సాహముతో ప్రజలు కన్పరచి అఖండ సన్మానము నొసగుచున్నారు. నెల్లూరు జిల్లాలో సన్మానములు జరుపుటకు విరివిగ యేర్పాటులు జరుగుచున్నవి. వ్యక్తులెందరో కానుకలు సమర్పించుట కంగీకరించిరనియు తెలియుచున్నది. ఆంధ్రదేశము ఇదివరకెప్పుడు దేశీయ నాయకాగ్రేసరులసన్మానవిషయమున ఇతర రాష్ట్రములకు వెనుకపడి యుండలేదు. ఈమాటు కూడ రైతులు, కార్మికులు, విద్యార్థినులు, విద్యార్థులు ఆబాలగోపాలము అసమాన సన్మానమొనర్చి, కాంగ్రెసు యందుగల భక్తిని లోకమునకు చాటకోరుచున్నాము.

---

### జవహరిలాల్ గారి ప్రోగ్రాం – నెల్లూరు జిల్లా

చెన్నపురినుండి గ్రాండు ట్రంక్ యక్స్ప్రెస్‌లో తే 18—10—36 ది ఆదివారము ఉదయం 10 గం॥ 20 ని. నాయుడుపేట చేరెదరు.

**తే 18—10—36 ది.**

| ప్రవేశం. | | | | వదలుట. |
|---|---|---|---|---|
| నాయుడుపేట | ఉ॥ 10-20 ని. | సభ | 15 ని. | 10-30 |
| కాళహస్త్రి | ఉ॥ 11- | సభ | 10 ని. | 11-15 |
| వెంకటగిరి | ఉ॥ 12- | సభ | 20 ని. | |
| | | భోజనము, విశ్రాంతి | | మ॥ 2-0 |
| గూడూరు | మ॥ 3-0 | సభ | 15 ని. | మ॥ 3-15 |
| మనుబోలు | మ॥ 3-25 | సభ | 1 నిమిషం. | |
| నెల్లూరు | 4-15 ని. | టీపార్టీ | 15 ని. | |
| ,, | | సభ | 1 గంట | సా॥ 5-30 |
| బుచ్చిరెడ్డిపాళెం | సా॥ 6-15 ని. | సభ | 15 ని. | 6-30 |
| అల్లూరు | రాత్రి 7-15 ని. | సభ | 15 ని. | 7-30 |
| కావలి | రాత్రి 8-30 ని. | సభ | 30 ని. | |
| ,, | భోజనము, ప్రచారకులతో సంభాషణ, విశ్రాంతి. | | | |
| ,, | | | | తే 19 ది ఉ॥ 6-30 |

**తే 19—10—36 ది.**

| | | | | |
|---|---|---|---|---|
| సింగరాయకొండ | ఉ॥ 7-30 | సభ | 15 ని. | ఉ॥ 7-45 |

---

## నెల్లూరు జిల్లాబోర్డు ఎన్నికలు.

నెల్లూరు జిల్లాబోర్డు ఎన్నికలు నవంబరులో జరుగనున్నవని రూఢిగా తెలియుచున్నది. ఈ మధ్యభాగములో సర్కిళ్ల విభాగమని, సీట్లు హెచ్చించుటని, యెలెక్షనుకు ముందే బోర్డు విభజింతురనెడి వదంతులు కలిగించి ప్రజల నెన్నోవిధముల భ్రమింపజేసిరి. లోలోపల యేమి యాలోచించుకొనిరో కాని చివరకు యెలెక్షనే ముందు జరుపుటకు నిర్ణయించిరి. బోర్డు విభజించినచో తాము యెట్టి కుతంత్రముల బన్నినను రాజాసాహెబుల వారు దక్షణబోర్డుకు అధ్యక్షులుగావచ్చుట దుర్ఘటమనెడి భయమే యీ పన్నాగమునకు కారణమని తోచుచున్నది. యేది యెట్లున్నను గత పదిహేను సంవత్సరములు జస్టీసు పరిపాలన ప్రజలకెంత హాయము కలిగించినది సర్వలోకవిదితము. అందువల్లనే దేశమునకంతకు మహోన్నత పదమును జూపుటకు నిరంతరము పాటుబడుచుండు కాంగ్రేసు సంస్థ యీమాటు ఎన్నికలలో పాల్గొని తమ పక్ష అభ్యర్థుల నిలిపి గెలిపించి బోర్డును స్వాధీనపరచుకొని ప్రజా సేవ చేయ బూనుకొనుచున్నది. కావున ఓటరులెల్లరు స్వార్థదృష్టినివీడి ప్రజాక్షేమమునకై పాటుబడు కాంగ్రెసుసంస్థను పూజింతురని కోరుచున్నాము.

---

## కిసాన్ మహాసభ.

అఖిలభారత కిసాన్ మహాసభ ఆ॥ భా॥ కాంగ్రెసుతోబాటు ఫైజుపూరునందు జరుపుటకు యేర్పాట్లు జరుగుచున్నవి.

---

### ఆంధ్రసభ, నెల్లూరు—నవరాత్ర మహోత్సవములు.

ఈనెల 20, 21, 22 తేదీల శ్రీ ఆంధ్రసభవారి నవరాత్ర మహోత్సవములు జరిపెదరు. సభాభవనమున ప్రతిదినము సాయంకాలము 6 గంటలకు ఫలాహారముల విందును ఆయాదినముల పురమందిరమున కొన్ని నాటకరంగములును ప్రదర్శింపబడును. సభా సభ్యులెల్లరు తమ చందాలను కార్యదర్శికి బంపప్రార్థితులు. ఆహ్వానములు ప్రత్యేకముగా బంపబడును.

కె. నారాయణరావు,
ఆంధ్రసభ కార్యదర్శి.

---

## సంసార నౌక.

ఈ వారం ఫిలిం ప్రపంచంలో అత్యుత్తమ స్థానమాక్రమించిన దేవీ ఫిలిమ్సువారి "సంసార నౌక" నెల్లూరు కొత్తహాలులో 17 తేది నుంచి ప్రదర్శింపబడనుంది. రసపిపాసులారా! మాటు చవిజూడ రారా?

—యస్. అహమ్మద్ ఖాన్,
కొత్తహాలు.

# ఎర్రబల్లె రైతుల దురవస్థ

## జమీందారు, జిల్లాబోర్డువారి ఉదాసీనత

ఈ గ్రామం గడచిన 1935 సం॥ సెప్టెంబరు నెలవరకు హమారు ఎస్టేటులో చేరియుండెను. పిమ్మట వరిపాలింపబడు సంస్థానాధిపతులగు శ్రీ యార్లగడ్డ వెంకటకృష్ణబ్రహ్మణ్యం గారు మైనరు అయినందున వారికల్లి లక్ష్మమ్మగారి రేటింబడి క్రిందికి వచ్చినది. గ్రామ దవ్వులు మమారు రు 3000 లు, పెట్టుపాగు యు 560 లు, సివాయి పారంబోకు 3250 లు తోట భూముల విస్తీర్ణం యు 120 లు. మోపాడు ప్రాజెక్టులో యీ గ్రామము ఆయాకట్టు యు 544 లు. ఇందులో సాగుఅయినది యు 80 లు ఈ లెఖలను చూచినచో యీ గ్రామము యేస్థితిలో వుండునది తెలియగలదు. అందరకిని వ్యవసాయ వృత్తి చేయుటకు వ్యవసాయమునుగాని నిజంగా 30 మంది కూలినాలికలన జీవించుచున్నారు.

ఈ గ్రామ చెరువు 10 సం॥లుగా నిండుటలేదు. ఈ గ్రామమును చూచినవారికి చెరువు, తోటలు, ప్రాజెక్టు భూములు కలిగియుండుటచేత మెట్టుతిగా మందభాగ్యులని తోచవచ్చును. 25 సం॥ యీకల యీ గ్రామస్తులు మోపాడు ప్రాజెక్టు పనులు చేయుకొనుచు పిమ్మట గవర్నమెంటువారు యేర్పరచిన చింతలదేవి క్యాటిల్ ఫారములో కూలి సంపాదించుకొనుచున్నారు. ఇటీవల ఈ క్యాటిల్ ఫారము ఎత్తివేయబడినది. ఈ గ్రామస్తులు నిరాధారులై కొందరు మదరాసు, రంగూను మొదలగు పట్టణములకు కూలికొరకు వెళ్లుచుండిరి. భూమి పడనగునట్లు వర్షములేనిది 10 మాసములకు పైగా అయినది. పశ్వాదులు మేతలేక యెత్తుండి పడిపోవుచున్నవి. త్రాగుటకు నీరు దొరకుటకూడ కష్టముగనున్నది.

12-9-36 తేది చింతలదేవి క్యాటిల్ ఫారములో యిరిగేషన్ కాన్ఫరెన్సుకని శ్రీ కావలి డెప్యూటీ కలెక్టరు దొరవారు వచ్చియుండగా ఈ గ్రామ రైతులు వారి వద్దకువెళ్లి తమకష్ట నిష్ఠూరములు మనవి చేసుకొనుచు తెనుక చింతలదేవి నుండి మోపాటివరకు రోడ్డు వేయవలయునని రైతుతీసి యెస్టిమేటు చేయించి యుండిరిగదా, ఆపని యిప్పుడు చేయించి కూలి కల్పించి యీ కరవులో కాపాడవలయునని అర్జి దాఖలు చేసుకొనిరి. ఆపని జిల్లాబోర్డు వారిదని చెప్పుచూ, అర్జిని కలెక్టరు గారికి పంపెదనని చెప్పిరి. ఇంతవరకును యేమియును జరుగలేదు. చెరువుతూము మిక్కిలి శిధిలమై పోయివున్నది. చెరువుక్రింద గల మాగాణి గొల్లు రు 60 లు శిరం కలిగి పండినను ఎండినను శిస్తు చెల్లించవలసినదిగా యున్నది కంచెవుల్లరి 30 సం॥ క్రిందట కొన్నిమాసికల గింజలతో ప్రారంభమై 10॥ పూర్వము రు 300 లై అప్పటినుండి ఒక్కొక్క రూపాయవంతున వృద్ధి యగుచున్నది.

గడచిన రెండు పర్యాయములున్న ఎలెక్షన్లలో మాగ్రామ ప్రాంతములవారు, మేము శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారికి వోట్లు యిచ్చియుంటిమి. ఇందుకు మాకు ప్రతిక్రియగా జరిగిన మేలు ఏమిటంటే మేము కూలినాలి చేసుకొని బ్రతుకుటకు ఆధారముగానున్న చింతలదేవి క్యాటిల్ ఫారం ఎత్తివేయించబడమున్నూ, ముందు మా గ్రామములలో పెట్టబడి, పిమ్మట చింతలదేవి ఫారములోనికి తీసుకొ[illegible]పోబడి మాకు సంబంధించి మాకు సమీపమున[illegible]న్న కాంగ్రెసు పోస్టాఫీసును, మేము ఎన్ని[illegible]లు పెట్టుకొని ఎంత మొరపెట్టుకొన్నను రా[illegible]ందరకు మూర్ఖం

మాకు కలిగిన లాభాలు. ఇందుకు రెడ్డిగారు కొంతవరకు కారకులని యీ ప్రాంతపువారి అభిప్రాయం.

జిల్లాబోర్డు మెంబరులారా! ఈ బీద రైతుల మొర మీకు వినబడుటలేదా? రైల్వే సెస్సుకని బీదరైతులవద్ద వసూలుచేసిన మొత్తం లక్షలకొలది వున్నదికదా. ఆ డబ్బును ఎలక్ట్రిక్కు కంపెనీవారికిచ్చి వడ్డీకొరకు తకవులాడుకొనక పోతే, కాటక పరిస్థితులలో అల్లాడు ప్రజలకొరకై కొంత వెచ్చించరాదా? చింతలదేవినుండి మోపాటివరకును రోడ్డును యిప్పుడు ఎందుకు వేయించకూడదు?

జిల్లాబోర్డు సభ్యులారా! ప్రజా ప్రతినిధులారా!! యీ ధాతరవులో యీ బీద రైతులను ఒక్కమారు జ్ఞాపకమునకు తెచ్చుకొని పాయపడ ప్రార్థన.

వ. ర. స. పతి.
తూర్పు యర్రబల్లెవాసి.

# జవహర్లాల్‌గారి వచనములు

## ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘం

శనివారంపు సుబ్బారావు గారు.

లోకల్ బోర్డుల ఎన్నికల విషయమై పండిత జవహర్లాల్ నెహ్రూగారు యీనెల 7 తేది చెన్నపురి సముద్రపుటొడ్డున వారికి ప్రజలిచ్చిన సన్మానసభలో మాట్లాడుచు యీదిగువ అంశములను తెలిపిరి

"We shall rather see these elections lost than allow the congress to buy success at the cost of its ideal. The congress ideal should not be allowed to be lowered" అని తెలిపిరి.

అనగా కాంగ్రెసు సిద్ధాంతములను పట్టిగలిపి ఎన్నికల విజయమును చేకూర్చుటకు యత్నించుటకన్న ఎన్నికలలో ఓడిపోవుటయే మంచిది. కాంగ్రెసుయొక్క గౌరవమునకు ఎట్టి కళంకమును ఆపాదింపకుండ దాని గౌరవమును అత్యున్నత స్థానమందే ఎల్లప్పుడును వుండునట్లు యత్నింపవలెను.

ఈ విషయంలో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘము ఏలా ప్రవర్తించినదో నిర్మొగమాటముగ మరొకప్రకటన చేయుడం అవసరం. ఎన్నికలు జరిగిన జిల్లాలలో కాంగ్రెసు సిద్ధాంతములకు, గౌరవమునకు కళంకమువచ్చినట్లు ప్రవర్తించిరను విషయము అవసరమైన నేను ఋజువుచేయగలను. కళంకమువచ్చినదను కారణాలతో ఎన్నికలు జరిగినజిల్లాలలో అంతఃకలహము యేర్పడి అవి యింకను పెరుగుచున్నవి. ఇట్టివాటిని పెరగకుండా వుండుటకు ఆంధ్రరాష్ట్ర సంఘము స్థానిక తత్వాలతోగాక స్నేహభావముతో యత్నించి అనుకూల వాతావరణమును ఎన్నికలు జరిగినజిల్లాలలో కలిగించకపోయినచో వారి విధ్యుక్తధర్మము నెరవేర్చుటలో విఫలులైయున్నారని చెప్ప సాహసించినందులకు కోపపడకుందురను ఆశతో నున్నాను.

పూనాయందలి సోషలిస్టులీగు కార్యదర్శి జి.పి. ఫేరుగారు వికాస్ అను ఒక వారపత్రికను క్రొత్తగా పెట్టుటకై డిక్లరేషనకొరకు బోగా అధికారులు రు 2000 లు ధరావతుకోరిరి.




అనాల్‌జిన్ (రిజిస్టర్డు)

మీారేల తలనొప్పి, వొంటితలనొప్పి, ఆమవాతము, కంటినొప్పి, నడుమునొప్పి, వాపులు దగ్గులు, పడిశెము, సంధి స్తంభనము, బెణుకులు గాయములు మొదలగు నొప్పులచే బాధపడెదరు. వీటికన్నిటికి అనాల్‌జన్ దివ్యౌషధము. అన్ని మందులషాపులలో దొరకును.

సీసా 1-కి రు 0—6—0.

హోల్ ఏజంటు,
యం. ఎ. శేషగిరిరావు,
అల్లూరు, నెల్లూరుజిల్లా.

# అమృత

రక్తశుద్ధి ద్రావకము.

ఇది రక్తహీనత, మలబద్ధకము, అజీర్ణము, కీళ్లనొప్పులు, సోమరితనము, మేహవ్రణములు, సుఖసంకటములు, నిస్సత్తువ, కడుపులోమంట మొదలగువ్యాధులను నివారించి శరీరమునకు కాంతిని ముఖమునకు తేజస్సును యిచ్చును. ఈమేలైన యౌషధమువలన నెందరో యారోగ్యవంతులైనారు.

కేసరికుటీరం ఎగ్మూరు — మదరాసు.
ఏజంట్లు: సీతారామాంజనేయ స్టోర్సు — బెజవాడ.

# మెట్రోపాలిటన్

## ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్.

శుద్ధస్వదేశి సంస్థ,

| | | |
|---|---|---|
| మూలధనము | ... | 1 లక్ష. |
| గడచిన సం॥ వ్యాపారము | ... | 70 లక్షలు. |
| అమలులోనున్న వ్యాపారము | ... | 200 లక్షలు. |

చెంగల్పట్టుజిల్లా మిరాశిదార్ల సంఘ కార్యదర్శియగు

వేనాటి. ఈ. వేణుగోపాలరెడ్డిగారిని

మాకంపెని తరపున ఆర్గనైజరుగ నియమించితిమి. పలుకుగల స్త్రీ, పురుషులు మాకు ప్రతినిధులుగ పనిచేయుటకు కావలెను.

వివరములకు:—

డి. వెంకటేశ్వర్లు బి. ఏ. (లేక) జి. సి. యస్. లింగం,
ఇన్‌స్పెక్టరు, బ్రాంచి సెక్రటరి,
121 చైనాబజారురోడ్డు, 3, యర్రబాలుచెట్టివీధి,
జి. టి. మదరాసు. మదరాసు.

# కృష్ణ జిల్లాలోని జమీందార్లు

(కనిపారపు సుబ్బారావుగారు.)

ఈ జిల్లాలోని జమీందార్లలో కేలరకోట ఎస్టేటు (చల్లపల్లి జమీందారుగారు) వుయ్యూరు ఎస్టేటు కపిలేశ్వరపురం ఎస్టేటు, కొల్లిపోలు, ఎలవర్రు, మిర్జాపురం ముక్త్యాల మున్నగు ఎస్టేట్ల యొక్క జమీందార్లు లోకల్ బోర్డుల ఎన్నికలలో పాల్గొన్నారు. వీరిబట్టి మిగతా జమీందార్లు వీరి పార్టీలను బట్టి ఏదో ఒక పైపునచేరి ఎన్నికల రంగంలో నాటకాలను రక్తికట్టేటట్టు చేస్తుండకుండా వుంటారా!

లోకల్ బోర్డుల ఎన్నికలతోటి సంతుష్టిచెందక శాసనసభా ఎన్నికలను ప్రజాసామాన్యమునకు ఏర్పడ్డ స్థానములకు వీరు పోటీచేసి అకిరాక్య శాసనసభలను కూడా ఆక్రమించుకున్నారు.

ఈ జమీందార్లు తమ గ్రామాలలో విద్యా విత్త రాజకీయములలో కలిగించిన చిక్కులెన్నో తెలుసుకొనగలరా! తెలుసుకొన్నట్లు వీరి జమీన్ గ్రామప్రజలు తగిన ఆందోళనలు చేయవలసివుంది.

## బెజవాడ తాలూకాలోని జమీందార్లు

జనాబుల్ అగ్రాశ్ సూరనేని వెంకట పురుషోత్తమ జగన్నాథ గోపాలరావు బహద్దూరు జమీందారు ఆఫ్ నార్త్ మైలవరం ఎస్టేటు. బయాఫియట్ లిమండ్, మైలవరం.

2. జనాబుల్ అగ్రాశ్ సూరనేని వెంకట కృష్ణయ్యరావు బహద్దూర్, జమీందారు ఆఫ్ మైలవరం.

3. మహారాజశ్రీ బొమ్మిరెడ్డి కోటిరెడ్డిగారు ప్రొప్రైటరు ఆఫ్ కొత్తకొండ, మాచవరం ఎస్టేటు

4. మ రా శ్రీ కామదాస వెంకటరామారావుగారు, ప్రొప్రైటరు ఆఫ్ చెవుటూరు.

5. జనాబుల్ అగ్రాశ్ సూరనేని వెంకట నారాయణరావు బహద్దూరు జమీందారు ఆఫ్ మైలవరం వగైరా బయాఫియట్, లిమండ్, మైలవరం.

## నందిగామ తాలూకా

6. మక్కెనపల్లాశ్ లిమిట వసాపట్ మర్త్ జల్ ఒ ఆ వి. మంజేట్ వాసిరెడ్డి శ్రీచంద్ర మౌళేశ్వర ప్రసాద నాయుడు ముక్త్యాల బహద్దూరు జమీందార్ ఆఫ్ చింతలపాటి వంటు పల్లా మహాల్లాపుటాలా, ముక్త్యాల.

7. జనాబుల్ అగ్రాన్ నాయని వెంకట రంగారావురెడ్డి, జమీందారు ఆఫ్ మునగాల పరగణా బయాఫియట్ - లిమండ్, మునగాల.

8. జనాబుల్ అగ్రాశ్ మంత్రిప్రగడ వెంకట హనుమంతరావు వగైరా ప్రొప్రయిటర్సు ఆఫ్ లింగాగిరి ఎస్టేటు, బయాఫియట్ లిమండ్ (నందిగామ)

## తిరువూరు డివిజన్

9. జనాబుల్ అగ్రాశ్ వెల్లంకి రామకృష్ణరావు జమీందారు ఆఫ్ పూటుకూరు ఎస్టేటు బయాఫియట్ లిమండ్ (తిరువూరు)

10. జనాబుల్ అగ్రాశ్ గోటగిరి వెంకట కృష్ణారావు జమీందారు ఆఫ్ గంపలగూడెం ఎస్టేటు బయాఫియట్, లిమండ్.

11. జనాబుల్ అగ్రాశ్ పాశేటి విజయ పురుషోత్తం పంతులు వగైరా, ప్రొప్రైటరు ఆఫ్ లింగాల ఎస్టేటు.

12 కిరాయిదార్ పి. జలాదత్ వస్త్రగహి వేణా పార్థసారథి అప్పారావు బహద్దూరు జమీందార్ ఆఫ్ భద్రాచలం వగైరా.

13. మ రా శ్రీ రాజా గంగరాజుగారు వగైరా ప్రొప్రయిటర్ ఆఫ్ విస్సన్నపేట ఎస్టేటు బయాఫియట్, లిమండ్ - (ఏలూరు)

14. మ రా శ్రీ ఇనుగంటి వెంకట గోపాలరావుగారు వగైరా ప్రొప్రయిటర్ ఆఫ్ నరసాపురం వగైరా ఎస్టేటు.

15 మ రా శ్రీ అయ్యంకి వెంకటకృష్ణారావు పంతులుగారు ప్రొప్రయిటరు ఆఫ్ చిందుపల్లి ఎస్టేటు.

16. మ రా శ్రీ అడుసుమల్లి గోపాలకృష్ణయ్యగారు ప్రొప్రైటరు ఆఫ్ రంగాపురం వగైరా గుడివాడ

17. మ రా శ్రీ మాకేటి వెంకట నాగభూషణరావు వగైరా ప్రొప్రైయిటరు ఆఫ్ వేమిరెడ్డిపల్లి, బందరు.

18. జనాబుల్ అగ్రాశ్ వెల్లంకి రాధాకృష్ణారావు, ప్రొప్రయిటరు ఆఫ్ నరసలపాడు ఎస్టేటు బయాఫియట్, లిమండ్.

19 మ రా శ్రీ మాల్ రాజలక్ష్మి వెంకటమ్మారావు బహద్దూరు ప్రొప్రయిటరు ఆఫ్ మచ్చవపల్లి వగైరా.

20. మ రా శ్రీ యినుగంటి వెంకట శేషాచల రామచంద్రరావు వగైరా జమీందారు, ఆఫ్ కొనవరాజు పాలెం ఎస్టేటు

21. మ రా శ్రీ రావిలి అలివేలు మంగతాయారమ్మారావు, జమీందారిణి ఆఫ్ ముద్దలపారవ ఎస్టేటు.

22. జనాబుల్ అగ్రాశ్ గోటగిరి వెంకట కోదండరామ వగైరా, ప్రొప్రయిటర్సు ఆఫ్ బయాఫియట్, లిమండ్.

23. జనాబుల్ అగ్రాశ్ గోటగిరి కిచ్చెయ్యారావుగారు వగైరా ప్రొప్రయిటర్సు ఆఫ్ కొండూరు వగైరా.

24. జనాబుల్ అగ్రాశ్ చేటుకూరి వెంకట జగన్నాథరావు వగైరా ప్రొప్రయిటర్సు ఆఫ్ మునుపల్లి ఎస్టేటు.

25. జనాబులు అగ్రాశ్ గోటగిరి వెంకట నరసింహారావు వగైరా ప్రొప్రయిటర్సు ఆఫ్ గోలింకొండ ఎస్టేటు.

26. జనాబుల్ అగ్రాశ్ కటికనేని వెంకట నరసింహారావు వగైరా, ప్రొప్రయిటర్సు ఆఫ్ పుట్టేల ఎస్టేటు

(సశేషము)

## రైతు ఋణవిమోచన సంఘము.

వార్ధ జిల్లాలో అర్వి తాలూకాలోని రైతుల కొరకై ఋణవిమోచన సంఘమును స్థాపించిరి! యీ సంఘము యీనెల 1 తేది నుండి పని ప్రారంభించును. శక్తిసాయమునకై కాంగ్రెసు కార్యకర్తలను కల్పించవలెనని యీ ప్రాంతములోని రైతులు ప్రతినిధులు వారికి విన్నవించుకొనిరి.


# ధాతుబల.



డా. సి. ఎ. కె. చార్యా, చిలకపాడు, ఒంగోలుతాలూకా.

నరములకు మంచి బలమును కలిగించటానికి వీర్యమును వృద్ధిచేసి మంచి తేజస్సును పటిమ నిచ్చును. రక్తమును వృద్ధిపరచి మలబద్ధకమును అగ్నిమాంద్యము, కాళ్లుచేతులు మంటలు, నిసత్తువను పోగొట్టి పెదడుకు బలంకలిగించి శరీరము చురుకుదనము నిచ్చును. విద్యార్థులపాలిటి కల్పవృక్షము. గర్భిణీ స్త్రీలకు సుఖప్రసూతిని ప్రసాదించును.

సర్టిఫికేటు

నేను తొమ్మిది సంవత్సరములనుండి గర్భకోశ సంబంధమయిన నొప్పితో చాలా బాధపడుచుంటిని. యునాని, ఆయుర్వేద, ఇంగ్లీషు వైద్యులు నాబాధను నివారింపచేయలేక పోయిరి. డాక్టర్ సి.ఎ.కె. చార్యాగారు నాకు చికిత్స యొనర్చిరిప్పుడు మంచి ఆరోగ్యస్థితిలో నున్నాను.

"ఏ పా బీ బి"

ఇండస్ట్రియల్ అసిస్టెంటు, గవర్నమెంటు ట్రయినింగు స్కూలు, షాకీ మహమ్మదలీ ఉమర్, గుంటూరు.

ఏజంట్లు: ఆర్యన్ ఫార్మసి, ట్రంకురోడ్డు, నెల్లూరు.

నకిలు మందును చూచి మోసపోకుడు

40 సం॥లుగా ప్రఖ్యాతి జెందినది. కేవలము బాధసాధని.

# అమృతాంజనము

అన్ని నొప్పులకు దివ్యామృతము.




తలనొప్పుల మాన్పును, వాయుపోటులను బాపును పార్శ్వపు, నొప్పుల కారతోలును, పోట్ల పోగొట్టును, రేణుకుల భేదించును, వాపుల రూపుమాపును. దగ్గును తగ్గించును, దురదను తొలగించును.

అమృతాంజన్ లిమిటెడ్,

మద్రాసు, బొంబాయి, కలకత్తా.

# ది బాంబే మ్యూచుయల్ లైఫ్ అస్యూరెన్సు సొసైటి, లిమిటెడు.

సం॥ 1871 లో స్థాపితము.

అతి పురాతనమైనది భద్రతమైనది.

సరసమైన చందాలు, అధికమైన లాభములు.

గత వర్షపు బోనసులు.

సంవత్సరమునకు రు 1,000 లకు } జీవిత భీమాపై రు 26. యెండోమెంటుపై రు 21.

గ్రామ ఏజంటు

శ్రీ గిరిరాజు వెంకటకృష్ణయ్య, ఏజెంటు ముత్తుకూరు, నెల్లూరుజిల్లా

*Nellore Address*

పల్లెకొండ బలరామయ్య, హోల్ట్, ట్రంకు రోడ్డు, నెల్లూరు.

## ఆంధ్రరాష్ట్ర రైతు సంఘ కార్యనిర్వాహక సభ

[illegible] ఈనెల 11 తేది 12 గంటలకు నెల్లూరు పురమందిరమున శ్రీయుత గొట్టిపాటి బ్రహ్మయ్య గారధ్యక్షతక్రింద సమావేశమై క్రింది తీర్మానములు ఏకగ్రీవముగ అంగీకరింపబడెను.

### తీర్మానములు

1 శ్రీయుత జవహర్లాల్ గారు వచ్చెదరు 30 తేదీన నెల్లూరుకు ఆంధ్రరాష్ట్ర రైతు సంఘము తరపున సన్మానపత్రము సమర్పించుటకును ఆహ్వానించుటకును, అవసరమైన ఏర్పాటులు చేయుటకును కొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తి, వలసాని బాలశేఖరావు, గొట్టిపాటి బ్రహ్మయ్య గార్లను ఉపసంఘముగా నియమించడమైనది.

2. ఫైజుపూరులో జరుగనున్న అఖిల భారత కిసాన్ మహాసభకు శ్రీయుత ఆచార్య రంగా యం. యల్. ఏ. గారిని అధ్యక్షులుగా వరింపవలెనని ఈ సభవారు అఖిలభారత కిసాన్ కమిటీ వారికి సిఫారసు చేయుచున్నారు.

3. రానున్న శాసనసభల ఎన్నికలను గురించి ఆంధ్రరైతుల కర్తవ్యమునుగూర్చి ఆలోచించుటకు నిడుబ్రోలు సభలో చేయబడిన తీర్మానము ననుసరించి నవంబరు మొదటి వారములోగా ఆంధ్రరైతుల ప్రత్యేక సమావేశము జరుపుటకున్నూ సదరుసభకు తేదీలు స్థలనిర్ధారణ అవసరపు ఏర్పాట్లు చేయుటకు సంఘఅధ్యక్ష కార్యదర్శులకు అధికారమివ్వడమైనది.

4. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘమువారి ద్వారా పార్లమెంటరీ బోర్డువారికి మద్రాసు చట్టసభలకు అభ్యర్థులుగా నిల్వకోరుచు దరఖాస్తులు పంపుకొనిన రైతుపోరాటదారులు తమ ఆదర్శకలను యోగ్యతలను గురించి అక్టోబరు 30 తేదీలోగా ఈసంఘ కార్యదర్శి కొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తి (పోతవరం, ఏలూరు తాలూకా) గారికి తెలుపవలెనని కోరడమైనది.

5. కృష్ణ నెల్లూరు జిల్లాలలోని జస్టిసుపార్టీకి చెందిన ప్రధానులు జిల్లాబోర్డు ఎన్నికలదారుల కక్షల సవరణ సందర్భమున అక్రమ లాభముల కాంక్షించి మిగుల గర్హనీయముగ వర్తించి వందులకు వారిచర్యను ఖండించుచు ముందైనను సక్రమముగ నీతిబద్ధముగ ఎన్నికల కార్యక్రమమును సాగింప హెచ్చరించడమైనది.

6. ఆంధ్రరాష్ట్ర సామ్యవాద సంఘ కార్యదర్శిగారైన శ్రీయుత పుచ్చలపల్లి సుందరయ్యను అరెస్టు చేయుటను గురించి ఈ సభవారు ప్రభుత్వమువారి చర్యపట్ల తమ తీవ్రమైన అసమ్మతి ప్రకటించుచున్నారు.

కొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తి
కార్యదర్శి.

---

## భార్యను భర్త చంపుట

చిత్తూరు తాలూకాలో చేరిన పోరూరను గ్రామమున వృషపాపారెడ్డి అనువాడు తన భార్య తల్లిగారింటికి పోయి పిలిచినను రావందున మొన్నటి దినమున అత్తగారింటిలోనే భార్యను కత్తితో పొడిచిచంపెను. వీనిని పోలీసువారు అరెస్టుచేసిరి.

## రాజద్రోహ నేరము.

ముద్దాయి నిర్దోషియని ప్రభుత్వము వారి అప్పీలును హైకోర్టు త్రోసివేయుట.

కోయంబత్తూరు పురపాలక సంఘ సభ్యులు, కాంగ్రెసు వాదియగు సి. పి. సుబ్బయ్య మొదలియారుగారు రాజద్వేష పూరితములగు ప్రచురణములను పంచిపెట్టెనని మొదలియారుగారిమీద ప్రెస్సుయమర్జన్సీ ఆక్టు 18 సెక్షనుక్రింద పోలీసువారు కేసుపెట్టిరి. సబ్ డివిజనల్ మెజస్ట్రీటుగారు ముద్దాయిని నేరస్థునిగ నిర్ణయించి 6 నెలలు కఠిన శిక్ష విధించెను.

ముద్దాయి జిల్లా సెషన్సు జడ్జిగారి కోర్టులో అప్పీలు చేసుకొనగా ముద్దాయి నిర్దోషియని తీర్పు చెప్పబడెను. సెషన్సు జడ్జిగారి తీర్పుపై ప్రభుత్వమువారు హైకోర్టులో అప్పీలుచేసిరి. న్యాయమూర్తులు కె. యస్. మీనన్‌గారు అప్పీలును త్రోసివేయుచు ప్రచురణయందలి కొన్ని భాగములు వేరు వేరుగ చదివినయెడల ప్రభుత్వముపై ద్వేషము కలుగజేయ వచ్చుననియు, కాని మొత్తముమీద చూచినయెడల రాజద్వేష ప్రేరకమని భావించుటకు అవకాశము లేదనియు తీర్పు యిచ్చిరి.

## పరిశ్రమాభివృద్ధికి రూపాయవిలువ తగ్గించాలి.

భారతదేశంలో పరిశ్రమలు అభివృద్ధిచెందుటకు రూపాయవిలువ తగ్గించుట ఆవశ్యకమని ఇండియా కామర్సు ఛేంబరుల ఫెడరేషను అధ్యక్షుడగు డి. పి. ఖయితాన్‌గారు మైసూరు కామర్సు ఛేంబర్సునందు తెలిపిరి.

---

## పౌరసత్వముల నెవరు నిరోధింపకూడదు.

(1 వ పేజి తరువాయి)


చేయుటకు అంగీకరించిరి. చేరనివారిలో కొందరకు పౌరస్వాతంత్ర్యమన ఏమియో తెలియనివారు కొందరు కాంగ్రెసువారిచే నీ సంస్థ ప్రారంభింప బడినదను కారణముచే చేరనివారు మరికొందరు. కాగా సంఘముతో సంబంధము గలదను కారణమున చేరనివారింకొందరు. రాజకీయములందును భేదాభిప్రాయములు గలవను కారణముచే ప్రజలందరకును సంబంధించిన ప్రాథమిక పౌర స్వాతంత్ర్యముల గాపాడుకొనుటకు కలసి పనిచేయుటకు ఇష్టపడనివారు కొందరుండుట దురదృష్టము.

వీరు తెలిపిన ఆక్షేపణలు సరియైనవని భావించుచో, ఈదేశమునందెవరును మరియొకరితో కలసి పనిచేయ వల్లుట అసంభవము. కాని అదృష్టవశమున మితవాదులలో నందరును శివస్వామయ్యరు గారితో ఏకీభవించుటలేదు. సర్వెంట్సు ఆఫ్ ఇండియా సంఘమునకు చెందిన మితవాద నాయకులందరును, పౌరస్వాతంత్ర్య సంఘమున చేరుట సంతోషకరము.










Printer Publisher, and Editor—N. Venkatarama Naidu, Zamin Ryot Press, Gandhi Chouk, Nellore.